

కల్వకుర్తి మండలం మార్చాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. అచ్చంపేటలో కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. అచ్చంపే పట్టణంలోని 7వ వార్డులో నిర్వహించిన వార్డుసభల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరయ్యారు. తాడూరు మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలను అదనపు కలెక్టర్ అమరేందర్ ఆకస్మికంగా సందర్శించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1, 15 వార్డుల్లో నిర్వహించిన వార్డుసభలో, మండలంలోని మార్చాలలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. కొల్లాపూర్ మండలంలోని మాచినేనిపల్లిలో అదనపు కలెక్టర్ దేవసహాయం హాజరయ్యారు. డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేస్, డీపీఓ రామ్మోహన్‌రావు, ఆర్డీఓ మాధవి, స్పెషల్ ఆఫీసర్ చందులాల్, తహసీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, పక్కన కలెక్టర్ బదావత్ సంతోష్

■ **ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని ఆందోళన**

వెల్దండ మండలం కొట్రలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని గ్రామస్తులు ఆందోళన చేశారు. గ్రామంలో దాదాపుగా 300 మంది లబ్ధిదారుల వివరాలు నమోదు చేయకపోవడంపై నిరసన తెలిపారు. దీంతో రేషన్‌కార్డు, ఉచిత విద్యుత్, వంటగ్యాస్, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో పేర్లు రాలేదని అధికారులతో వాగ్వివాదం చేశారు. తహసీల్దార్ లబ్ధిదారులకు నచ్చజెప్పడంతో శాంతించారు.

■ కల్వకుర్తి మండలంలోని పంజుగులలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడే ప్రయత్నం చేయగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు అడ్డుకున్నారు. మార్చాలాలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

■ తిమ్మాజిపేటలో డీఈఓ, మండల ప్రత్యేకాధికారి రమేష్‌కుమార్ హాజరయ్యారు.



తిమ్మాజిపేటలో మాట్లాడుతున్న డీఈఓ రమేష్‌కుమార్



వెంకటాపూర్‌లో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దైవ సహాయం



తెలకపల్లి మండలం గట్టురాయపాకులలో..



తాడూరు గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అమరేందర్



బల్మూరు మండలం మైలారంలో..



చారకొండ మండలం చంద్రయాన్‌పల్లిలో..



పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో..



కల్వకుర్తిలో..

## క్లుప్తంగా

### వేగంగా పనులు పూర్తి చేస్తాం



**కల్వకుర్తి రూరల్:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయనున్న గద్దర్ విగ్రహ ఏర్పాటు పనులు వేగంగా పూర్తి చేస్తామని విగ్రహ కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ అన్నారు. మంగళవారం విగ్రహ ఏర్పాటుపై కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలను చర్చించారు. పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే విగ్రహాన్ని తీసుకొచ్చి ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు తీర్మానించారు.

### పీహెచ్‌సీని సందర్శించిన జాతీయ బృందం



**బిజినేపల్లి:** మండల కేంద్రంలో మంగళవారం జాతీయ జనాభా పరిశోధన బృందం సభ్యులు పీహెచ్‌సీని సందర్శించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో జాతీయ బృందం సభ్యులు డా. మాళవిక, కవితలు మాట్లాడి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను, రిపోర్టులను తనిఖీ చేశారు. డీపీఓ రేణయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహ, సిబ్బంది రమేష్, గంగ, అశోక్, కుమార్, శ్వేత, మంగ, సిబ్బంది పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం

**అచ్చంపేట రూరల్:** మండలంలోని రంగాపూర్‌లో మంగళవారం సురక్ష పీపుల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 158 మందిని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేరు. వైద్యుడు సీఏ చైతన్య, పంచాయతీ కార్యదర్శి శివ, జనార్దన్‌రెడ్డి, బాల్‌రాజు, జ్ఞానేశ్వర్, అంబిక, తిర్పతమ్మ, స్రవంతి, మహేష్, పాల్గొన్నారు.

### మండల స్థాయి కబడ్డీ పోటీలు



**వెల్దండ:** మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, క్రీడ కార్యదర్శిగా అమర్‌నాథ్‌యాదవ్, సహాయ కార్యదర్శిగా వెంకటరమణారెడ్డి, సభ్యులు వెంకట్‌రెడ్డి, వజ్రలింగం, సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి, హెచ్‌ఎం రవీందర్, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

### టైలరింగ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**అచ్చంపేట:** మండల కేంద్రంలో మంగళవారం పట్టణ టైలరింగ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండూరు గోపినాథ్, ప్రధాన కార్యదర్శిగా ఎ.రవి, కోశాధికారిగా నారాయణ, ఉపాధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాసులు, ఎం.విజమ్, పి.మల్లయ్య, రఫత్, గౌరవ అధ్యక్షుడిగా సయ్యద్, శ్రీనివాసులు, రజాక్, శ్రీనివాసులు, సర్దార్ తదితరులు ఎన్నికయ్యారు.

### ఆర్థికసాయం అందజేత

**వెల్దండ:** మండలంలోని అజిలాపూర్‌లో కొరుపూరు బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.3వేలు, బీఆర్ఎస్ నాయకులు సమకూర్చిన మరో రూ.5వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో రమేష్‌గౌడు, కరుణకార్‌రెడ్డి, కృష్ణయ్య, రవికుమార్‌గౌడు, జంగయ్య, పుల్లయ్య, సోమయ్య, రవి తదితరులు ఉన్నారు.

### ఇసుకను తరలించొద్దు

**తెలకపల్లి:** దుందుబీనది నుంచి ఇసుకను తరలించొద్దని డిమాండ్ చేస్తూ మంగళవారం నడిగడ్డ గ్రామస్తులు నిరసన తెలిపారు. ఇసుక తరలించడంతో భూ గర్భ జలాలు తగ్గుతున్నాయన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ విషయమై ఎస్ నరేష్‌ను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల మేరకు నడుచుకునట్లు తెలిపారు.

## ప్రజాభవన్‌ను ముట్టడిస్తాం



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశావర్కర్లు

**నాగర్‌కర్నూల్‌రూరల్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశావర్కర్లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం పట్టణం నుంచి కలెక్టరేట్ వరకు ఆశావర్కర్లతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్లు రూ. 18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. 2023 సెప్టెంబరు 25వ తేదీ నుంచి అక్టోబర్ 9 వరకు 15 రోజుల పాటు ఆశావర్కర్లు నిరవధిక సమ్మె చేసినపుడు అప్పటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు స్పష్టమైన హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, నాయకుల వర్ధం పర్వతాలు, పొదిల రామయ్య, మల్లేష్, అశోక్, లక్ష్మణ్, ఆశావర్కర్ల సంఘం నాయకులు కళావతి, చేన్నమ్మ, రజిత, స్వప్న, శంకుంతల, బాలమని తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జెన్‌కో ఆర్టిజన్స్ దీక్షలు

**దోమలపెంట:** సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈగలపెంటలో శక్తి సదన్ ఎదుట భూగర్భ కేంద్రం ఆర్టిజన్స్ చేస్తున్న దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు వి.కిషన్ మాట్లాడుతూ ఆర్టిజన్స్ అందరు ఐక్యంగా కలిసి పోరాటం చేసి ఆరిజన్స్ కన్వర్షన్‌ను సాధించాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం.నరసింహ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, పి.నారాయణ, ఆర్.రామసుబ్బయ్య, జి.సత్యం, ఎస్‌కె.యూసఫ్, వి.మేరి, ఎస్.లక్ష్మీ, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మద్దతు తెలుపుతున్న ఏఐటీయూసీ, సీఐటీయూ రాష్ట్ర నాయకులు

## ఎక్సైజ్ అధికారుల దాడులు



కొల్లాపూర్ మండలం సున్నపుతండాలో బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు



లింగాలలో..

**కొల్లాపూర్:** మండలంలోని సున్నపుతండా, బోడబండతండాలలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. 300 లీటర్ల బెల్లం ఊటను, 20 లీటర్ల సారాను ధ్వంసం చేశారు. ఎంగంపల్లి తండా నుంచి పెంట్లవెల్లి మండల కేంద్రానికి స్కూటీపై ఇద్దరు వ్యక్తులు తీసుకొస్తున్న 6 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. వారి ఫోన్లను, స్కూటీని సీజ్ చేశారు. నిందితులను ఆయా మండలాల తహసీల్దార్ల సమక్షంలో బైండోవర్ చేశారు. తనిఖీల్లో కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, గద్వాల్ టాస్క్‌ఫోర్స్ సీఐసైదిరెడ్డి, ఎస్ఐలు హన్మంతు, మురళి తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తి రూరల్:** మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ తండా, జయప్రకాష్ నగర్ తండా, రాంనగర్ తండాల పరిధిలో మంగళవారం కల్వకుర్తి ఎక్సైజ్ బృందం, డీటీఎఫ్ మహబూబ్‌నగర్ బృందం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 14 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ జిల్లెల్ల వెంకటరెడ్డి తెలిపారు. సారా అమ్ముతున్న పద్మపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. డీటీఎఫ్ ఎస్ఐలు పురుషోత్తం రెడ్డి, రాజేందర్, సిబ్బంది సిరాజ్, నార్య, రఘు, పరశురాం, కృష్ణవేణి, ఏలియా, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**లింగాల:** మండలంలోని శాయిన్‌పేట, లింగాల, జీల్కుపల్లి, శ్రీరంగాపూర్ గ్రామాలలో మంగళవారం సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శాయిన్‌పేటకు చెందిన ఆంగోతు లక్ష్మి, శ్రీరంగాపూర్‌కు చెందిన చెంచు రాములు, లింగాలకు చెందిన అంబి లక్ష్మమ్మపై కేసులు నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ బాలకృష్ణారెడ్డి, డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి, ఎస్ఐ జనార్దన్, చిన్నరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

### వాల్ పోస్టర్ విడుదల



**బల్మూర్:** మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట మంగళవారం ఆ పార్టీ మండల కార్యదర్శి శంకర్‌నాయక్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యుడు బృందా కారత్, బీవీ రాఘవులు హాజరవుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లాల్ అహ్మద్, బాబర్, ఆంజనేయులు, బాలీశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

**పెద్దకొత్తపల్లి:** మండలంలోని కల్వకోల్ ప్రైవేట్ పాఠశాలలో సాయిమోడల్ స్కూలు, చెందు కాన్సెప్ట్ స్కూలు, గాయత్రి కాన్సెప్ట్ స్కూళ్లను మంగళవారం ఎంఈఓ శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. విద్యార్థుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

### డ్రంకెన్‌డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష

**ఉప్పునుంతల:** మండల పరిధిలో రెండు మూడు రోజులుగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను మంగళవారం అచ్చంపేట కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ వారికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా విధించారని ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. పట్టుబడ్డవారిలో వంగూరు మండలం నిజాంబాద్‌కు చెందిన ఎదమోని తిర్పతయ్య, యంగంపల్లికి చెందిన బండ్ల ఆంజనేయులు, కల్వకుర్తికి చెందిన గున్న రమణారెడ్డి ఉన్నారు. వారిని కల్వకుర్తి సబ్‌జైలుకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుపై మంత్రికి కృతజ్ఞతలు

**చిన్నంబావి:** మండలంలోని లక్ష్మీపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.నాలుగు లక్షల నిధులు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంజూరు చేయడంతో ఆయనకు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కృష్ణప్రసాద్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. కార్యక్రమంలో ఇటిక్యాల శేఖర్, రవీందర్‌గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**కందనూలు:** స్పౌజ్ బదిలీల కోసం ప్రభుత్వం జీఓ 317ను విడుదల చేయడంతో మంగళవారం పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి ప్రభుత్వంతో చర్చించి స్పౌజ్ బదిలీ ఉత్తర్వులను ఇప్పించేందుకు కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామసభలపై చాటింపు వేయించాలి

**నాగర్‌కర్నూల్:** గ్రామసభలపై గ్రామాల్లో ముందస్తుగా చాటింపు వేయించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి గూగుల్ మీట్ ద్వారా మాట్లాడారు. ఆర్డీఓలు, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లతో, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు, సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ప్రక్రియ, గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్షించారు. ప్రతిరోజు గ్రామసభ ద్వారా వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో డేటా ఎంట్రీ చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎలాంటి అపోహలకు సందేహాలకు తావివ్వకుండా అధికారులు క్షుణ్ణంగా ప్రజలకు వివరించాలని తెలియజేశారు.

### సీపీఆర్‌పై అవగాహన ఉండాలి



**నాగర్‌కర్నూల్ క్రైం:** ప్రతిఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య రాష్ట్ర శిక్షకులు శివకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో పోలీసు సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ అకస్మాత్తుగా ఎవరైన పడిపోతే శ్వాసను, హృదయ స్పందనను పరిశీలించాలని సూచించారు. సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. అదనపు ఎస్పీ రామేశ్వరరావు , డా. సంతోష్, అభిరామ్, డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

### పథకాలను వినియోగించుకోవాలి



**తిమ్మాజిపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ బహదూర్ కోరారు. తిమ్మాజిపేటలో ఆ పార్టీ నాయకులు ఉస్మాన్, లక్ష్మీనారాయణలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రేషన్‌కార్డులు అర్హులందరికీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. సమావేశంలో విండో మాజీ డైరెక్టర్ శ్రీరాం, చెన్‌రెడ్డి, రమేష్, మల్లేష్, శేఖర్ ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నాగర్‌కర్నూల్:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ఫిబ్రవరి 2న నిర్వహించే మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు స్టడీ చైర్లు అందజేత**


**బిజినేపల్లి:** మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్లు, బెంచీలు, గ్రీన్ బోర్డు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గురుకుల ప్రిన్సిపాల్ సుమతి, అధ్యాపకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అన్నదానం ప్రారంభం**

**కందనూలు:** జిల్లా కేంద్రంలోని శివాలయంలో శివ స్వాములకు ఆకారపు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆకారపు విశ్వనాథం, శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్‌నగర కాలనీలో సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతులు పంపిణీ



సర్టిఫికెట్లతో విద్యార్థులు

**కల్వకుర్తి:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్, జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించారు. జిల్లా క్రీడాశాఖ అధికారి కోట నాయక్ హాజరై మాట్లాడారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం కలుగుతుందన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. శివకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.